భూ హక్కుకు..శ్రీరామరక్ష!

విశాలాంధ్ర - ఆలమూరు : భూముల హక్కుదారుల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం కీలక అడుగు లేసిందని, భూమిపై కచ్చితమైన యాజ మాన్య హక్కులను నిర్ధారించేందుకు సరికొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చి ధ్రువీకరించిన భూ యాజమాన్య హక్కుల (కన్‌ఫర్మ్‌డ్ టైటిల్ విధానం) వివరాలతో ప్రత్యేక రిజిస్టర్ల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేసి, భూ హక్కు యాజమాన్య చట్టంలో కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా కీలక మార్పులతో కొత్తగా రూపొందించిన జగనన్న భూ హక్కు యాజమాన్య చట్టానికి శాసనసభ ఆమోదం తెలిపిందని కొత్తపేట ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, కొత్తపేట ఆర్డిఓ ముక్కంటి అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మడికి, పినపళ్ళ, పెదపల్ల, కలవచర్ల, సందిపూడి గ్రామాల రైతులకు జగనన్న భూ హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి సరికొత్త మార్గం పలు వివాదాలతో ప్రస్తుతం భూముల యాజమాన్యం అత్యంత సంక్లిష్టంగా మారిన విషయం తెలిసిందేనని, వివాదాలు లేకుండా ఉన్న కచ్చితమైన భూ హక్కుదారుల వివరాలు తెలుసుకోవడం క్లిష్టంగా మారిందని, భూ యాజమాన్య హక్కుల రిజిస్టర్లు భూముల రీ సర్వే జరుగుతున్న క్రమంలో ప్రతి గ్రామంలో ధ్రువీకరించిన భూ యాజమాన్య హక్కుల రిజిస్టర్లు తయారవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, పిఠాపురం నియోజకవర్గం వైకాపా పరిశీలకులు చల్లా ప్రభాకర్ రావు, మాజీ ఎంపీపీ తోరాటి రాంబాబు, నెక్కంటి వెంకటరాయుడు (బుజ్జి), యనమదల నాగేశ్వరరావు, నామాల శ్రీనివాసు,తహసీల్దార్ లక్ష్మీపతి, ఎంపీడీవో జాన్ లింకన్, డిప్యూటీ తహసీల్దార్ జానకి రాఘవ, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

విశాలాంధ్ర - రాజోలు : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మలికిపురం మండలం స్థానిక విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో రామానుజన్ జీవితంలోని విశేషాలు మరియు గణితంపై క్విజ్ నిర్వహించారు. ఈ క్విజ్‌లో రామానుజన్ టీం(కె శరస్ చంద్ర, పి. హేమంత్ కార్తిక్, సాయి కార్తీక్, సాయి, జయదీప్, తన్మయి) ప్రథమ స్థానంలో నిలువగా యూక్లిడ్ టీం ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలను కరెస్పాండెంట్ పివివి వర ప్రసాద్ అభినందించారు. గణితం పై భయాన్ని పోగొట్టి గణితం పై ఆశక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయురాలు కె. ఫణి లక్ష్మీ, కె.సోనియా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా బత్తుల

విశాలాంధ్ర - సీతానగరం : అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా జనసేన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ బొత్తుల వెంకటలక్ష్మి నిలిచారు. మండలంలో సీతానగరం గ్రామంలో గల లంకూరు గ్రామవాసి గాదంశెట్టి కృష్ణ ఇల్లు బుధవారం షార్ట్ సర్క్యూట్ సంభవించి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. దీనితో ఇంట్లో ఉన్న నగదు, బంగారం, దుస్తులు, ఇతరత్రా ఇంటి సామాగ్రి పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. ఈ విషయం స్థానిక జనశ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. తక్షణ అవసరాల నిమిత్తం 25 కిలోల బియ్యం,10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరరావు ప్రశాంత్ చౌదరి, గరగట్టి, చీకట్ల వీర్రాజు, మట్ట సురేష్, దాసరి రమేష్, బొమ్మిరెడ్డి సురేష్, వేగిశెట్టి రాజు, అడబాల బాబీ, జనసేన నాయకులు, వీరమహిళ పాల్గొన్నారు.

23న వికాస కార్యాలయంలో ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - కాకినాడ : "వికాస" ఆధ్వర్యంలో "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్" సంస్థలో టెక్నిషియన్ ఉద్యోగానికి ఈనెల 23వ తేదీ శుక్రవారం వికాస కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ ఉద్యోగానికి ఐటిఐ(ఫిట్టర్) ఉత్తీర్ణులై అప్రెటీస్(ఎన్‌సివిటి) కలిగిన ఫ్రెషర్స్ మరియు ఎక్స్‌పీరియన్స్ ఉన్న పురుష అభ్యర్థులు అర్హులు. వీరికి సంవత్సరానికి రూ.2.0 లక్షల నుండి రూ.3.5లక్షల వరకు జీతం ఉంటుంది. ఈ ఉద్యోగానికి ఎంపికైన వారు హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 23వ తేదీ (శుక్రవారం) "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్,ఆధార్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతోహాజరు కావలెను. వివరాలకు 8790400777 నంబర్‌లో సంప్రదించవలెను.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలం లోని చిరతపూడి గ్రామంలో వృద్ధులకు చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి దుప్పట్లను గ్రామానికి చెందిన వాలంటీర్లు సర్పంచ్ కోట బేబిరాణి చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బేబీ రాణి మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఉద్దేశంతో దుప్పట్లను వాలంటీర్లు అందించినట్లు తెలిపారు. సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ వృద్ధులకు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వృద్ధుల పట్ల మానవత్వ విలువలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి నేతల నాగరాజు, సొసైటీ చైర్ పర్సన్ మట్టపర్తి ఏడుకొండలు, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు గుత్తుల వెంకటేశ్వర రావు, పంచాయతీ సభ్యులు, సొసైటీ డైరెక్టర్స్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గోపాలపురం : మానవాళి రక్షణార్థమై మహాదేవుడు మనుష్య కుమారుడిగా భూమి మీదకి వచ్చాడని దైవజనులు బి. ఇమ్మాను యేల్ తెలిపారు. మండలంలోని వాదాలకుంట శాలెం ప్రేయర్ ఫెలోషిప్ వారు నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు సంఘ కాపరి వేల జకర్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ మాట్లాడుతూ క్రిస్మస్ అనగా సంతోషాల పండుగ అని ఏసుక్రీస్తు మనుషులను ప్రేమించి పరలోకము నుండి భూలోకానికి దిగివచ్చిన ఆయన ప్రేమను త్యాగమును వివరించారు. ఆయన చూపిన మాదిరిని అందరూ ఆచరించి ప్రేమ సమాధానములను ఒకరికొకరు పంచుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు విశ్వాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శాలెం మినిస్ట్రీస్ డైరెక్టర్ కె. మాణిక్యం, పాస్టర్లు జి. రవికుమార్. రామారావు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌జిఎస్ సోషల్ ఆడిట్

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్లపూడి మండలంలో ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా చేపట్టిన పనులు తక్కువే అయినప్పటికీ వీటిలో లోపాలు,ఎక్కువగానే ఉన్నాయని డ్వామా పిడీ రాంగోపాల్ పేర్కొన్నారు. తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం సోషల్ ఆడిట్ జరిగింది. గ్రామాల్లో తమ సిబ్బంది తనిఖీ ద్వారా గుర్తించిన వివిధ అంశాలను పరిశీలించగా, ఇంజనీరింగ్ అధికారి నిర్లక్ష్యం వెల్లడైనట్లు, భారీగా వేసినట్లు చెబుతున్న మొక్కలు మాయమయ్యాయని, వాటిని రికవరి చేయాలని తెలిపారు. ఈ ఆడిట్ లో ఎంపీడీఓ రాజశేఖర్, తనిఖీ టీమ్ లో ఏపీడి అప్పలరాజు, ఎస్ ఆర్ పి. జగన్నాథం, డిఆర్డీఏ సిబ్బంది మాలతి తదితరులు స్థానిక టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, రమేష్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

మంత్రి విశ్వరూప్

విశాలాంధ్ర - అమలాపురం : తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ స్కూళ్లలో బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ అందరూ చదువులు అభ్యసించాలన్న ఆశయాలకు అనుగుణంగా 8వ తరగతి విద్యార్థులకు ఎనిమిదో తరగతి బోధించే ఉపాధ్యాయులకు ఉచిత ట్యాబులను పంపిణీ చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని. డిజిటల్ విద్యలో భాగంగా విద్యాశాఖ ఆధ్వ ర్యంలో ట్యాబులు ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరంలో సీబీఎస్సీ విధానంలో ఇంగ్లీష్ మాధ్యమంలో పదో తరగతి పరీక్షలు రాసేలా పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం చేస్తున్న చర్యలో భాగంగా 24 గంటలు విద్యార్థులు పాఠ్యాంశాలు నేర్చుకోవడానికి వీలుగా కేవలం స్థితి మంతుల పిల్లలకే కాకుండా రాష్ట్రంలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఉన్న పిల్లలందరికీ పుట్టినరోజు కానుకగా టాబ్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఎనిమిదో తరగతి విద్యను అభ్యసిస్తున్న 14,561 మంది విద్యార్థులకు, 8వ తరగతి పాఠ్యాంశాలు బోధించే 1,944 మంది ఉపాధ్యాయులకు వెరసి రూ.54.05 కోట్ల విలువగల ట్యాబులను అందించడం జరుగు తుందన్నారు. స్థానిక ప్రాంతీయ హాస్పిటల్‌లో చిన్నారుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని జిల్లా సత్వర వైద్య సేవ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వి రవి సాగర్ మాట్లాడుతూ వారం రోజులపాటు విద్యార్థినీ విద్యార్థులు, టీచర్లకు ట్యాబ్‌లు ఇవ్వనున్నామన్నారు. వీటిలో బైజూస్ లెర్నింగ్ యాప్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, జువాలజీ, బయాలజీ, జియాలజీ, సివిక్స్, హిస్టరీ పాఠాలు తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు 8 భాషల్లో ఉంటాయన్నారు. విద్యా బోధన సులభతరం చేసేందుకు సత్వరమే వివిధ రకాల విషయాలు తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా ఈ ట్యాబ్లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సాలెం రాజు, ఎంఈఓ జి. ప్రకాశం, ఎంపీపీ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, ఆహార భద్రత కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, దృశ్యకళల అకాడమీ చైర్మన్ కే సత్య శైలజ, హితకారిణి సమాజం అధ్యక్షులు కే మునుకుమారి, సీఎంఓ, బివి సుబ్రహ్మణ్యం, సిఆర్పి శ్రీను బాబు, హెచ్ఎం ఎస్ఎల్వీ బాల తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడం ప్రధానం

-కాకినాడ జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు డాక్టర్ భాస్కర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) - 2023 కింద ఓటర్ల జాబితా రూప కల్పన ప్రక్రియలో భాగంగా స్వీక రించిన దరఖాస్తులను నాణ్య వంతంగా పరిష్కరించడం ప్రధానమని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పి. భాస్కర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో కె శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన జిల్లాకు సంబంధించి ఎస్ఎస్ఆర్-2023 కార్యకలాపాలపై ఈఆర్వో, ఏఈఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయా నియోజకవర్గాల ఈఆర్వోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. భాస్కర్ మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా కొత్తగా ఓటరుగా నమోదు, తొలగింపు, ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సవరించడం, బదిలీ తదితరాలకు సంబంధించి 66,499 క్లెయిమ్లు, అబ్జెక్షన్లు వచ్చాయని..వీటిలో ఇప్పటికే 49,476 దరఖాస్తుల పరిష్కారం జరిగిందని తెలిపారు. 2023, జనవరి 5న తుది జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో ఈ నెల 23 నాటికి దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తిచేయాలని సూచించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు బీవీ రమణ, జె. సీతారామారావు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె. రమేష్, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. మనోరమ, కుడా వైస్ చైర్మన్ కె. సుబ్బారావు, కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం. జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలం విద్యాశాఖ అధికారి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఎనిమిదో తరగతి విద్యార్థినీ విద్యార్థు లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబులు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో పంపిణీ చేశారు. బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు. రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబజాన్ మోజెస్, గోకిన సునేత్ర దేవి, జడ్పిటిసి ఏలిశెట్టి అమృత నరేష్, ఎంపీపీ బొబ్బరాడా సత్తిబాబు, పలువురు కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు సిద్ధం

విశాలాంధ్ర - రాజానగరం : మండలం లోని 21 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 1103 ట్యాబ్‌లు సిద్ధంగా ఉన్నాయని ఇన్‌చార్జి విద్యాశాఖాధికారి ఎం. రామన్నదొర అన్నారు. మండల కేంద్రమైన రాజానగరంలోని ఎంఈవో కార్యాలయంలో ఇందుకు సంబంధించి ట్యాబ్‌లను ఉపాధ్యాయులు బుధవారం అప్లోడ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో రామన్నదొర విశాలాంధ్రతో మాట్లాడుతూ మండలంలోని 14 ఉన్నత పాఠశాలలు 7 యూపి స్కూల్స్‌కి సంబంధించి ఎనిమిదో తరగతి చదువుతున్న 962 మంది విద్యార్థులతో పాటు 141 మంది ఉపాధ్యాయలకు సంబంధించి 1103 ట్యాబ్ తమ కార్యాలయానికి వచ్చినట్లు చెప్పారు. వాటిని ఈ నెల 28వ తేదీ లోగా విద్యార్థులకు అందజేయనున్నట్లు ఎంఈవో తెలిపారు. కాగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థుల సంఖ్య మండలంలో 923 మంది ఉన్నాట్లు పలువురు ఆరోపించారు.

వినియోగంలోకి జగన్నాథపురం రెండోవంతెన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జగన్నాథపురం కోటిపల్లి బస్టాండ్ వద్ద గతంలో కృంగిపోవడంతో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టిన రెండవ ంతెనను సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి బుధవారం ప్రారంభించారు. రూ.5.25 కోట్ల వ్యయంతో ఈ బ్రిడ్జి పునఃనిర్మాణ పనులు చేపట్టారు. కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, నగరపాలక సంస్థ కమిషనర్ కె. రమేష్ తదితరులు సమక్షంలో ప్రారంభోత్సవం జరిగింది. నిత్యం రద్దీగా ఉండే ఈ వంతెన వినియోగంలోకి రావడంతో కాకినాడ మీదుగా వెళ్ళే ఎన్నో వాహనాలకు, స్థానిక ప్రజలకు ప్రయోజనం కలుగనుంది. వంతెన కృంగిపోవడంతో కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చొరవ తీసుకుని అధికారులను సమన్వయం చేసుకుని చెన్నై ఐఐటి నిపుణుల ద్వారా రూ.5.25 కోట్లు ఖర్చు చేసి వంతెనను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు శ్రమించారు. ప్రస్తుతం పనులు పూర్తి చేసుకున్న ఈ వంతెనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ నేతల నిర్లక్ష్యం వల్లే కోటిపల్లి బస్టాండ్ వద్ద ఉన్న రెండవ వంతెనలో రాకపోకలు నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు చోడిపల్లి ప్రసాద్, మీసాల ఉదయ్‌కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్‌బషీరుద్దీన్, ఎస్ఈ సత్యకుమారి, డిఈ మాధవీ,తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - దేవరపల్లి : పల్లంట్ల ఈదుపుగంటి సూర్య ప్రకాశరావు రమణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 66వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల అండర్ 17 బాలికల క్రికెట్ పోటీలు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కె. మాధవి లత, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, విశాఖపట్నం స్మార్ట్ సిటీ మాజీ అధ్యక్షులు, గోపాలపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పరిశీలకులు గన్నమని వెంకటేశ్వర (జి వి) బుధవారం ప్రారంభించారు. ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని కలెక్టర్ మాధవి లత, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆవిష్కరించగా, ఏపీ స్కూల్ గేమ్స్ పతాకాన్ని కలెక్టర్ మాధవి లత ఆవిష్కరించారు. జిల్లా స్కూల్ గేమ్ పతాకాన్ని విశాఖ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ గన్నమని వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ కె. మాధవి లత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పల్లంట్ల గ్రామంలో మహిళా క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయక మన్నారు. ఈ పోటీలు ప్రారంభం కావడానికి విశాఖపట్నం స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ గన్నమని వెంకటేశ్వరరావు కృషి ప్రధాన కారణమన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ విద్యా వైద్య రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. సభకు ముందుగా కలెక్టర్ మాధవి లత ఎమ్మెల్యే తలారి వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేసి పావురాలు ఎగరవేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి 13 జిల్లాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవి లత ఎమ్మెల్యే తలారి వెంకట్రావు లను ఘనంగా సత్కరించి జ్ఞాపకాలను అందజేశారు. దేవరపల్లి మండలంలోని పల్లంట్ల గ్రామంలో రైతు లకు భూ శాశ్వత పత్రాలను కలెక్టర్ మాధవి లతా అందజేశారు. హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబుల ను అంజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి. జనార్దన్ రావు, దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైస్ ఎంపీపీ సుబ్బారావు, జడ్పిటిసి పి. స్వర్ణలత, మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు కూచిపూడి సతీష్, సర్పంచ్ నూతలపాటి వెంకటరమణ, ఎంపీటీసీ రాయుడు వెంకటరావు, కొవ్వూరు ఆర్డీవో మల్లిబాబు, తహసీల్దార్ ఎం రామకృష్ణ, ఎంపీడీవో కే ఉమామహేశ్వర శర్మ, హై స్కూల్ హెచ్ఎం చంద్రరావు, నియోజవర్గంలోని నాలుగు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, పిఈటి లు, ఆర్గనైజేషన్ సెక్రటరీలు, కోచ్ లు, మేనేజర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అంద చేశారు.

ప్రభుత్వ పోరంబోకు భూములు నిరుపేదలకు పంచాలి

-దళిత ఐక్య సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళన

విశాలాంధ్ర - కిర్లంపూడి : కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ గయాల్ భూములు పేదలకు పట్టాలు ఇవ్వా లంటూ మండల కేంద్ర మైన కిర్లంపూడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళిత ఐక్య సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం భారీ స్థాయిలో ఆందోళన నిర్వహించారు. ఆందోళనకారులు వినతి పత్రం ఇచ్చేందుకు తహసీల్దార్ కెవి మాధవరావు అందుబాటులో లేకపోవడంతో ఆందోళనకారులు ప్రధాన రహదారిపై బైఠాయించి భారీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు దళిత ఐక్య సమాఖ్య నాయకులు మాట్లాడుతూ గెద్దనాపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ గయాల్ భూమిని పట్టాలు ఇస్తామని చెప్పి తహసీల్దార్ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములకు స్థానిక నిరుపేదలకు పంచాలని వారు డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పోరంబోకు భూములను ఆయా గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేసారు. తహసీల్దార్ రావడం ఆలస్యం కావడంతో ప్రత్తిపాడు సామర్లకోట ప్రధాన ఆర్ & బి రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కెవి మాధవరావు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆందోళనకారుల వద్ద నుండి వినతిపత్రం స్వీకరించారు. విషయం తెలుసుకున్న కిర్లంపూడి ఎస్సై బి. తిరుపతిరావు పోలీస్ సిబ్బందితో తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది దొమ్మేటి సుధాకర్, దళిత ఐక్య సమాఖ్య జాతీయ అధ్యక్షులు దొమ్మేటి రాజా సతీష్, డాక్టర్ ప్రొఫెసర్ పిఎన్ రావు, డాక్టర్ తుర్లపాటి శీతల్, మురా రాజబాబు, మద్దా సురేష్ కుమార్, నియోజకవర్గ నాయకులు మాసా నాగేశ్వరరావు, గొల్లపల్లి చక్రధర్, బిరిసి రాజేష్, సరిపల్లి శామ్యూల్ రాజు, బర్రే రఘుబాబు, బెజవాడ వీరకుమార్, దేవబత్తుల దానియేల్ అధిక సంఖ్యలో దళిత ఐక్య సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయమార్కెట్ కమిటీ, కొత్తపేట
కార్యాలయము మార్కెట్ యార్డు, రావులపాలెం.

ఆర్.ఓ.సి.నెం.61/2022 టెండర్ నోటీసు తేది.20.12.2022

వ్యవసాయమార్కెట్ కమిటీ, కొత్తపేట, మార్కెట్ యార్డు, రావులపాలెం సందు ఏప్రియల్. 2022 నుండి మార్చి 2023 వరకు పేరుకుపోయిన అరటి చెత్తను తొలగించుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. అరటి చెత్త తొలగించుటకు టెండర్లు **ది.21.12.2022 నుండి 27.12.2022 మధ్యాహ్నం గం.2.00** లు వరకు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం గం.3.00 కు** టెండరుదార్ల సమక్షంలో షెడ్యూలు తెరవబడును. టెండరు షెడ్యులు పొందగోరువారు **ది.21.12.2022 నుండి 26.12.2022 వరకు** టెండర్లు పొందవచ్చును. షెడ్యుళ్ళు **ఖరీదు రూ.100/-** కార్యాలయమునకు చెల్లించి షెడ్యూళ్ళు పొందవచ్చును. షెడ్యూళ్లు పోస్టులో పంపబడవు. మిగిలిన వివరములను శ్రీ ఉన్నతశ్రేణి కార్యదర్శి, మార్కెట్ యార్డు, రావులపాలెం కార్యాలయము నందు తెలుసుకోవచ్చును.

వి. యశ్వంతరావు
ఉన్నతశ్రేణి కార్యదర్శి
వ్యవసాయమార్కెట్ కమిటీ, కొత్తపేట
మార్కెట్ యార్డు, రావులపాలెం.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పంచాయతీ అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర- వి. ఆర్. పురం : పంచాయతీ అభివృద్ధి తన ధ్యేయం అని రేకపల్లి పంచాయతీ సర్పంచ్ పూనం సరోజిని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రేఖపల్లి పంచాయతీ పరిధిలోని సుద్దగుడెం గిరిజన గ్రామంలో రాబోవు ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని త్రాగునీరు ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయని అందుకే ప్రజలకు ఎలాంటి త్రాగునీరు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు.గ్రామాల్లో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజల కోసం వీధి లైట్స్, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేశామని ఆమె వివరించారు. ఎప్పటికప్పుడు పంచాయతీ లోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి శ్రేయస్సు కోసం శ్రమిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పూణెం సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ శివ ప్రసాద్, సచివాలయ ఇంజనీర్ కుంజా తరుణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుబ్బయ్య కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర -వి. ఆర్. పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలపరిధిలోని రామవరం పంచాయతీ అడవి వెంకన్న గ్రామంలో, పండా సుబ్బయ్య ఇల్లు రెండు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. వారి కుటుంబానికి అండగా నిలిచిన ఎంపీపీ కారం లక్ష్మీ, నిత్యావసర సరుకులు అందించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ.హైమావతి, నాగిరెడ్డి, సుందరయ్య, సురేఖ,తదితరులు పాల్గొన్నారు.

నూతన టెక్నాలజీతో పొగాకు తోటలో చీడపీడల నియంత్రణ

విశాలాంధ్ర - గోపాలపురం : వర్జినియా పొగాకు తోటలపై ఏర్పడే చీడపీడలను నియంత్రించేందుకు నూతన టెక్నాలజీతో నియంత్రించవచ్చని కిసాన్ లింక్ సీఈవో మెహర్ ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో రైతు తమ్మిరెడ్డి మోహన్ రెడ్డి పొలంలో డ్రోన్ సహకారంతో వర్జినియా పొగాకు తోటలపై పురుగుమందులను స్ప్రే చేశారు. ఈ సందర్భంగా సీఈవో మెహర్ ప్రసాద్ మాట్లాడుతూ మనుషుల ద్వారా సాగు చేస్తే ఎక్కువ సమయం ఎక్కువ ఖర్చు అవుతుందని, డ్రోన్ సహకారంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలు సాగు చేయవచ్చు అన్నారు. ఐటిసి సిఫార్సు చేసిన పురుగు మందులు పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. రోజుకి సుమారు 35 ఎకరాల వరకు వివిధ పంటలకు పురుగుమందులను స్ప్రే చేయవచ్చని ఎకరానికి ఐటిసి ద్వారా సిఫార్స్ చేయబడిన రైతుల పొలములలో ఎకరానికి ఖర్చు 350 రూపాయలు ఖర్చు తో స్ప్రే చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా పని పురోగతి తక్కువ వ్యాధిలో రైతు ఆశించిన మేరకు వ్యవసాయ సాగు ముందుకు సాగుతుందన్నారు. ఈ క్రమంలో రైతులు కంపెనీ ప్రతినిధి నరేంద్ర మందాడి టెక్నీషియన్ రతన్ రాజులు పాల్గొన్నారు.

ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యం

విశాలాంధ్ర - కాకినాడ : ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ) మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఓటర్ల జాబితా పరిశీలకులు డాక్టర్ పి. భాస్కర్ కోరారు. బుధవారం ఆయన కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, ఈఆర్ఓ కే రమేష్‌తో కలిసి కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. బాల భవన్, గాంధీనగర్ ఉన్నత పాఠశాల ఆవరణలోని పోలింగ్ స్టేషన్లలో అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో సవరణలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై ఆయన సిబ్బందికి సూచనలిచ్చారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India
ట్రస్ట్ ఎసెట్ మేనేజిమెంట్ బ్రాంచ్, హైదరాబాద్, 3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ భవనం, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500095, ఫోన్: 040-24683303, 24683316

రుణగ్రహీతకు విక్రయం గురించి తెలియపరుస్తూ ప్రకటన (30 రోజుల నోటీసు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 6(2) / 8(6)}

టు : రుణగ్రహీత(లు)/తనఖాదారు/హామీదారు: ఎం/ఎస్ ట్రాన్స్‌ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్., ప్లాట్ నం.201,202ఎ&202బి, గుట్టల బేగంపేట్, కావూరి హిల్స్, హైదరాబాద్-50008 1. శ్రీ రాయపాటి జగదీష్, తండ్రి రాయపాటి గోపాల కృష్ణ, కెఎల్‌పి స్కూల్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు-522006. ఎం/ఎస్ ట్రాన్స్‌ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్ యొక్క లిక్విడేటర్ డా. గోవిందరాజుల వెంకట నరసింహారావు, సి/ఓ. రీస్ట్రక్చరింగ్ ఎల్ఎల్‌పి, ది స్కైవ్యూ 10, 18వ అంతస్తు, "జోన్ ఎ", సర్వే నెం.83/1, రాయదుర్గం, హైదరాబాద్-500032, ఇండియా. శ్రీ రాయపాటి జీవన్, తండ్రి రాయపాటి గోపాలకృష్ణ, 4-20-14/1, కెఎల్‌పి స్కూల్ రోడ్, రింగ్ రోడ్, సిద్ధార్థ నగర్, పట్టాభిపురం, గుంటూరు-522006. రాయపాటి రంగారావు (హామీదారు మరియు శ్రీమతి లీలాకుమారి చట్టబద్ధవారసులు) తండ్రి రాయపాటి సాంబశివ రావు, సర్వే నెం.301, 302 & 303, టిఎస్.నెం.1, బ్లాక్ నెం.1., వార్డ్ నెం.2, కొత్త వార్డు నెం.3, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు-522006. శ్రీమతి లక్ష్మి (శ్రీమతి లీలాకుమారి చట్టబద్ధవారసురాలు) తండ్రి రాయపాటి సాంబశివ రావు, 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళి నగర్, గుంటూరు-522006. శ్రీమతి సీహెచ్ వాణి, భర్త సీహెచ్.శ్రీధర్, 8-2-684/2, ప్లాట్ నెం 106, రాక్ లెవల్ అప్ట్స్, గులోమ్హర్ అవెన్యూ, రోడ్ నెం 12, బంజారా హిల్స్, హైదరాబాద్-500033. శ్రీమతి దేవికా రాణి (హామీదారు మరియు శ్రీమతి లీలా కుమారి యొక్క చట్టబద్ధ వారసురాలు), తండ్రి రాయపాటి సాంబశివ రావు, 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళినగర్, గుంటూరు-522006. శ్రీ యలమంచిలి విజయ్ (ఎలమంచిలి జగన్మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసుడు), తండ్రి శ్రీ జగన్మోహన్‌రావు యలమంచిలి (లేటు), డోర్ నెం.6-4-101, 4/2-3వ లైన్, అరండల్‌పేట, గుంటూరు-522006. శ్రీ నారయ్య చౌదరి తండ్రి లేటు వీరయ్య చౌదరి, 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళి నగర్, గుంటూరు-522006. శ్రీ యలమంచిలి సంజయ్ (యలమంచిలి జగన్మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసుడు), తండ్రి శ్రీ జగన్మోహన్ రావు యలమంచిలి (లేటు), డోర్ నెం.6-4-101, 4/2-3వ లైన్, అరండల్ పేట, గుంటూరు-522006. శ్రీ యలమంచిలి అజయ్ (యలమంచిలి జగన్మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసుడు) తండ్రి శ్రీ జగన్మోహన్ రావు యలమంచిలి (లేటు), డోర్ నెం.6-4-101, 4/2-3వ లైన్, అరండేల్‌పేట, గుంటూరు-522006.

డియర్ సర్/మేడమ్,

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 కింద హామీగా పెట్టిన స్థిర ఆస్తుల యొక్క 30రోజుల విక్రయ నోటీసు.

మీనుండి బాకీ మొత్తం రాబట్టుటకు సెక్షన్ 13 (2) కింద షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి-1& ఆస్తి-3 కి సంబంధించి తేదీ: 01.01.2016న మరియు షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి-2కి సంబంధించి 02.12.2019న డిమాండ్ నోటీసు ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) ద్వారా డిమాండ్ చేసినప్పటికీ బకాయి మొత్తాన్ని చెల్లించుటలో మీరు విఫలమైనారు.

బకాయిలు తిరిగి చెల్లించనందున సర్ఫేసీ చట్టంలోని నిబంధన 8(1) కింద షెడ్యూలు ఆస్తి-1 & షెడ్యూలు ఆస్తి-3కి సంబంధించి తేదీ:08.09.2017న, షెడ్యూల్-2 ఆస్తికి సంబంధించి తేదీ:17.03.2020న స్వాధీనత ప్రకటన జారీచేయడమైనది. ఆస్తి స్వాధీనం చేసుకున్న తరువాత సైతం బ్యాంకునకు, మీరు బాకీ ఉన్న మొత్తాన్ని చెల్లించలేదు. అందుచేత ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తర్వాత ఇ-వేలం/బహిరంగ వేలం/ప్రైవేటు ఒప్పందం ద్వారా కింద పేర్కొన్న రిజర్వు ధరకు కింద ప్రస్తావించిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. వేలం యొక్క తేదీ మరియు సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలు వేరుగా జారీచేయు విక్రయ నోటీసు ద్వారా తెలియజేయబడతాయి. అత్యధిక ధర ఆఫర్ చేసిన వారికే ఆస్తి విక్రయించబడును. ప్రైవేటు విక్రయం ద్వారా లేదా వ్యక్తులనుండి కొటేషన్లు ఆహ్వానించడం ద్వారా కూడా ఆస్తి విక్రయించవచ్చును కనుక బ్యాంకు మరియు ఉద్దేశిత కొనుగోలుదారుకు ఆమోదయోగ్యమైన నియమనిబంధనలకు లోబడి విక్రయం జరుగుతుంది. ఆస్తి విక్రయం ద్వారా లేదా కొటేషన్స్ పొందడం ద్వారా ఏ వ్యక్తికైనా ఆస్తిని విక్రయించాలన్న ప్రతిపాదన మీరున్నట్లయితే ఈ లేఖ/నోటీసు అందిన తేదీ నుండి ఏడు రోజుల్లోపు ఆ విషయాన్ని నాకు తెలియపర్చవచ్చును. ఆ విధంగా చేయడంలో మీరు విఫలమయినట్లయితే మీకు అటువంటి ప్రతిపాదన లేదని భావించి టెండర్లు ఆహ్వానించుట/బహిరంగ వేలం/ఇ-వేలం ద్వారా ఆస్తుల విక్రయానికి నేను ఉపక్రమిస్తాను. డిమాండ్ నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాన్ని బహిరంగ వేలం నోటీసు ప్రచురణ తేదీకి ముందు బ్యాంకు చేసిన వ్యయం, ఖర్చులతో పాటు తదుపరి వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లించినట్లయితే షెడ్యూలులో ప్రస్తావించబడిన ఆస్తుల విక్రయం కొరకు తదుపరి చర్య తీసుకోబడదని మీరు గమనించవలెను.చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విమోచన హక్కు అందుబాటులో ఉన్నది.

ఆస్తుల షెడ్యూలు

1	ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, అరండల్‌పేట, 4వలైన్, హోటల్ గీతా రెసిడెన్సీ మరియు అరండల్‌పేట మున్సిపల్ పార్క్ దగ్గర, గుంటూరు టి.ఎస్.నం:532, బ్లాక్‌నం:09, అసెస్‌మెంట్ నం:1021044812, రెవిన్యూ వార్డ్ నం: 17, పాత వార్డునం:03, కొత్త వార్డునం:05, వార్డునం:06, పాత డోర్ నం.లు: 6-4-101, 6-4-101/ఎ, కొత్త డోర్ నం: 31-4-340, 4/2-3లో ఉన్న 1042 చదరపు గజాల విస్తీర్ణంలో 3 వాణిజ్యంగా/సంస్థాగతంగా ఉపయోగించు భవనాలతో కూడి స్థలం మొత్తంగా.
	రిజర్వు ధర: రూ.14,91,00,000/- (పద్నాలుగు కోట్ల తొంభై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)
2	ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, లక్ష్మీపురం మెయిన్ రోడ్డుకు దగ్గరగా, 4వలైన్ లక్ష్మీపురం, బ్రాడీపేట్, రెవిన్యూ వార్డు నం:08, వార్డు నం:04, డోర్ నం:5-91-26, మున్సిపల్ పాత వార్డు నం:02, కొత్త వార్డు నం:03, పాత అసెస్‌మెంట్ నం: 04975,కొత్త అసెస్‌మెంట్ నం:1021019762, బ్లాక్ నం:01, టి.ఎస్.నం:01, ప్లాట్ నం:07 నందు గల 1066.0 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు భవనంతో గల ట్రిప్లెక్స్ ఇండిపెండెంట్ ఇల్లు యావత్తు.
	రిజర్వు ధర: రూ.9,39,00,000 (తొమ్మిది కోట్ల ముప్పైతొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)
3	ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, బిక్కవోలు, కెనాల్ రోడ్డు, శ్రీ గణేశ్ రైస్ మిల్ దగ్గర, 13 ఎకరాల 82 సెంట్ల భూ విస్తీర్ణానికి గాను ఆర్.ఎస్.నం. 224/2,224/3,223/4,223/1, 223/1, 224/1, బి, 224/1, 224/1బి, 224/1, 224/3, 225/3, 226/1,226/1బి, 227/3, 226/ఎ,227/2బి, 227/4బి, 221/2బి, 224/2, 224/3,227/3బి, 223/1, 227/3బి, 225/2, 223/1 నందు గల వాణిజ్య భూమి. హద్దులు: ఉత్తరం: రైల్వే భూమి, దక్షిణం: కెనాల్ రోడ్డు, తూర్పు: ఇతరు ఖాళీ స్థలం, పడమర: ఆర్&బి రోడ్డు.
	రిజర్వుధర: రూ.6,73,00,000 (ఆరుకోట్ల డెబ్బైమూడు లక్షల రూపాయలు మాత్రమే)

తేది: 19.12.2022 అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జన హృదయ విజేత జగన్

విశాలాంధ్ర - కైకలూరు : అఖిలాంధ్ర జన హృదయ విజేత ప్రియతమ నేత ముఖ్యమంత్రి జగనన్నకు కైకలూరు నియోజకవర్గ ప్రజల తరపున తన కుటుంబం తరపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం ను పురస్కరించుకుని కైకలూరు సంత మార్కెట్ సెంటర్ లోని వై ఎస్ ఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పార్టీ శ్రేణులతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ దేవుని కృపతో జనాశీస్సులతో జగనన్న నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని ఆకాంక్షిస్తున్నా నన్నారు. అనంతరం లాంగ్ లివ్ జగన్ అంటూ హాజరైన పార్టీ శ్రేణులు మిన్నంటే నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి అడివి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ల బేబీ, కైకలూరు సర్పంచ్ డి ఎం. నవరత్న కుమారి,వైస్ ఎంపిపి మహ్మద్ జహీర్,మండల పార్టీ అధ్యక్షులు భత్రాజు శివాజీ,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

తణుకులో : వైసీపీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని పౌర సరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. బుధవారం తణుకు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంచారు.గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం,ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేద ప్రజలకు 32 లక్షల పట్టాలు ఇవ్వడం ఒక చారిత్రాత్మకమని అన్నారు. అనంతరం పట్టణంలోని రెడ్ క్రాస్ సొసైటీ, ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి సుబ్బారావు, బోడపాటి వీర్రాజు, మునగాల శ్రీనివాసు, సూరంపూడి కామేష్, పొట్ల సురేష్, అమ్మిరెడ్డి, తాటిపర్తి శ్రీనివాస్ తణుకు పట్టణ మహిళా అధ్యక్షురాలు నూకల కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెంలో : సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా తాడేపల్లిలో జరిగిన రక్తదాన శిబిరంలో చింతలపూడి నియోజకవర్గం నుంచి వైసీపీ నాయకులు సొంగా సందీప్ పాల్గొని రక్తదానం చేశారు. ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గం నుంచి సందీప్ హాజరయ్యారు. లింగపాలెం మండలంలో సీఎం జన్మదినోత్సవ వేడుకలను ప్రజలు గ్రామాల్లో జరిపారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేశారు. ఎమ్మెల్యే ఎలీజా, మండల స్థాయి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

భీమవరం టౌన్‌లో: ముఖ్యమంత్రి జగన్ ప్రజల మనిషి అని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు బుధవారం పట్టణం లోని త్యాగరాజు భవనంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లా ఎస్ పి యు.రవి ప్రకాష్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ లు ముందుగా నియోజకవర్గ స్థాయి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం భారీ కేకు కట్ చేసి ముఖ్యమంత్రి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం మహిళలకు పలు ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రతిక్షణం ప్రజల కోసమే ఆలోచిస్తారని, సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించి ప్రతి విద్యార్థి కూడా ఉన్నత చదువులు అభ్యసించి బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకునే విధంగా వేలకోట్ల నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఖర్చు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, గూడూరి ఉమ బాల ,గూడూరి ఓంకార్ కోటిపల్లి బాబు, కడలి ధర్మారావు, మానేపల్లి నాగన్న బాబు ,పాలవెల్లి మంగ, కాను బోయిన వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో : వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని జడ్పిటిసి మల్లం వసంతరావు ఎంపీపీ కోర్స పోచమ్మ అన్నారు .బుధవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాలలలో మొక్కలు నాటి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నవరత్న పథకాలు అర్హులైన ప్రతి ఇంటి వారికి చేరుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం రేంజ్ ఆఫీసర్ కే శ్రీవాణి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చందా ప్రసాదు, సొసైటీ అధ్యక్షులు బోద శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ ప్రెసిడెంట్ సిరి జగదాంబ నాయకులు బి. ప్రేమ్ కుమార్, ఉప్పల రాంపండు, చిట్టి బొమ్మ శ్రీను, కొప్పుల సత్యనారాయణ, చిట్టి బొమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో: జగన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దళిత ఐక్య వేదిక అధ్వర్యంలో ప్రకాష్ నగర్ లోని పేదలకు దుస్తులు, పళ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంట సుందర్ కుమార్, ఎఎంసి మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ గంట అనితారాణి, పాలపర్తి జోనా, పట్టెం శుభాకర్, జంగం మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడులో : స్థానిక వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలను మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహాల వద్ద కేక్ కట్ చేసి ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్స్ అందించారు. అనంతరం పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశగాని శ్రీనివాస గౌడ్, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి ఎంపీపీ వాళ్ళ లక్ష్మీదేవి వైస్ ఎంపీపీ కేశగాని వెంకటేశ్వరమ్మ, సర్పంచులు ఉదయ్, లక్ష్మణ్, నాయకులు కామినేని వెంకటేశ్వరరావు, గుద్దేటి భాస్కర్, సౌకత్, సన్నేపల్లి శ్రీనివాసరావు, సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఆదర్శనీయమని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముంగర నరసింహారావు అన్నారు. ముంగర ఆధ్వర్యంలో బుధవారం సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకుని మండలంలోని కొల్లేరు గ్రామం వడ్లకూటి తిప్పలో వడ్డీ కులస్తులు భారీ స్థాయిలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కత్తిరించి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలలో పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నబి గారి వీరయ్య, నబి గారి జానకిరావ్, జయ మంగళ కొండలు, ముంగర రామబ్రహ్మం, కొల్లేటి పెద్దలు పాల్గొన్నారు.

కైకలూరు నియోజకవర్గంలో : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు నోబుల్ ఇంటివద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కైకలూరు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జగనన్న అభిమానులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, బొడ్డు నోబుల్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో ఏలూరు వసుంధర వాలంటీర్స్ ద్వారా రక్తదాన శిబిరం నిర్వహించారు. తరువాత కైకలూరు గవర్నమెంట్ హాస్పటల్ లో ఇన్ పేషెంట్స్, అవుట్ పేషెంట్లకు ఫ్రూట్స్, బ్రెడ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ర్యాలీగా కైకలూరు ఎండిఓ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పులమాలలు వేశారు. అనంతరం చావలపాడు సువర్ణ ఫీడ్స్ అండ్ నీడ్స్ షాపు వద్ద జగనన్న అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. బొడ్డు నోబుల్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బొడ్డు నోబుల్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు అబ్రహం లింకన్ , బండి ప్రసాద్, పత్తిపాడు మాజీ సర్పంచ్ అలెక్స్, మాచవరం మాజీ సర్పంచ్ దండే సైమన్ రాజు, శేఖర్ ,జై రాజు, సాల్మను, చిన్ని, గరికి ముక్కుల శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళ్ళలో: జననేత జగనన్న జన్మదినోత్సవ వేడుకలు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద అమిరం గ్రామంలో కోపల్లె సహకార బ్యాంక్ అధ్యక్షులు వేగేశ్న రామకృష్ణ రాజు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో ఉండి నియోజకవర్గ వై.ఎస్.ఆర్.పార్టీ ఇన్‌చార్జి పి.వి.ఎల్ నరసింహ రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు జనరంజకంగా పరిపాలన అందిస్తోందని, ఇచ్చిన అన్ని వాగ్దానం లను నెరవేరుస్తూ,ప్రజల మన్న నలను పొందుతున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. ఈ సందర్భంగా రక్త దాన శిబిరాలతో పాటు పేదలకు దుప్పట్లు, పండ్లు పంచిపెట్టారు.అనంతరం కేకు కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుమత్స విశ్వనాథ రాజు, పాచిగోళ్ల సోమేశ్వరరావు, దొక్కు సోమేశ్వర రావు, బిరుడుగడ్డ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఎవరికీ తలవంచని వ్యక్తిత్వం, కష్టాలెన్ని ఎదురొచ్చినా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే తపన, నమ్మిన సిద్ధాంతం, విలువల కోసం దృఢంగా నిలబడే వ్యక్తిత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సొంతమని ఆలమూరు మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, నెక్కింటి వెంకటరాయుడు (బుజ్జి), మాజీ ఎంపీపీ తోరాటి రాంబాబు కొనియాడారు. వైఎస్ జగన్ 50వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చెముడులంక, చొప్పెల్ల, పెదపల్ల, పలు గ్రామాల్లో జగన్ రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దొండపాటి చంటి, అడబాల వీర్రాజు, మోటూరి సురేష్, దొండపాటి శ్రీను, దంగేటి చంద్రకళ బాపనయ్య, ఏడిద సత్యశ్రీ ప్రసాద్, నెక్కింటి ప్రమీల సూర్య ప్రకాష్, గోడితి వెంకన్న, దియన పెద్దకాపు, జాంప్రోలు మాణిక్యం, సుంకర కామరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అనపర్తిలో : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళు న్నారని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్ 2024లో కూడా ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ ఆవరణలో సీఎం జగన్ 50వ జన్మదినోత్సవం సందర్భంగా పంచాయతీ పాలక మండలి సభ్యులు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ఘనంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్తి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్ వారా కుమారి, చిర్ల వీర్రాఘవరెడ్డి, పంచాయతీ ఈవో మల్లిడి విజయ్ రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు సత్తి వెంకటరామారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, పార్టీ టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, రాష్ట్ర బట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, ఎన్‌సిఆర్ మురళి, చింతా సుజాత వీర్రాఘవ రెడ్డి, సాయి, ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమలాపురంలో : కామనగరువు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ అధ్యక్షతన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజులపూడి బాస్కరరావు, వార్డు మెంబర్లు పితాని శివాజీ, తోత్తరముడి శ్రీను, రాజులపూడి నాగేశ్వరరావు, సందాల లక్ష్మీ సతీష్, చొల్లంగి శ్రీను, కుంచె అనీల్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, ఆదినారాయణ, పంచాయతీ చిబ్బంది, సచివాలయ సిబ్బంది, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ జన్మదిన వేడుకలను రాజవొమ్మంగి మండల వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక గాంధీబొమ్మ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా స్థానిక గురుకుల బాలికల పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం ఎంఈఓ కార్యాలయం వద్ద జిల్లాపరిషత్ విద్యార్థులకు బైజూస్ టాబ్‌ల పంపిణీ కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వడుగుల జ్యోతి,ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేశ్వరరాజు, గణజాల తాతారావు,కనిగిరి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో : పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే తలారి వెంకటరావు తెలిపారు. బుధవారం గోపాలపురంలోని మూడు గ్రామ సచివాలయాల ఉద్యోగుల ద్వారా ఏర్పాటుచేసిన జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా తలారి వెంకట్రావు భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సచివాలయ ఉద్యోగులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు కోసం రామ్మోహన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు కాకులపాటి లలిత శ్రీను, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎస్కే ఖాదర్ వలీ, కార్యదర్శి చిన్న వెంకయ్య అమ్మ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో : అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్ తలారి వెంకట్రావు అన్నారు దేవరపల్లి మండలం పల్లంట్ల ఈడుపుగంటి సూర్య ప్రకాష్ రావు రవణమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి లభించడం రాష్ట్రానికి ఎంతో అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కె. మాధవి లత, ఏఎంసీ చైర్మన్ జి. జనార్దన్‌రావు, ఎంపీపీ దుర్గారావు, గోపాలపురం నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు వెంకటేశ్వరరావు, వైసీపీ మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, సర్పంచ్ నూతలపాటి వెంకటరమణ, ఎంపీటీసీ రాయుడు వెంకటరావు, వైస్ ఎంపీపీ సుబ్బారావు, గడ జగదీష్, గడ రాంబాబు, ఆచంట అనసూయ, జెడ్పీటీసీ పి. స్వర్ణలత, కావల శ్రీనివాస్, పార్టీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో : నియోజకవర్గంలోని పలు గ్రామాలలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మలికిపురం జడ్పీటీసీ సభ్యులు బళ్ళ ప్రసన్న కుమారి రత్న రాజు పాల్గొన్నారు. మలికిపురం మండలం మలికిపురం కూడలిలో ఎమ్మెల్యే రాపాక వర ప్రసాద్ రావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని పార్టీ అబ్జర్వర్ గాదిరాజు వెంకట సుబ్బారాజుతో కలిసి సీఎం జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. తొలుత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గుడిమెల్లంక, సోంపల్లి, తాటిపాకలో కేక్ కట్ చేసి, రాజోలు ఏరియా ఆసుపత్రిలో ఆమె రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. అనంతరం మామిడికుదురులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతానగరంలో : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేక్ కటింగ్, వృద్ధులకు పండ్లను అందచేశారు. ఎంపీపీ జ్యోత్స్న, ఎంపిడివో రమేష్, సర్పంచ్ ముత్యాలు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ చంద్రలీల, గెద్దాడ త్రిమూర్తులు సమక్షంలో కేక్ కట్ చేశారు. మదర్ థెరిసా సెంటర్‌లో దానరి కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ బాబు, మండల వైసీపీ కన్వీనర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాల యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో: మండల కేంద్రమైన రౌతులపూడిలో మార్కెట్ సెంటర్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని భారీ గజమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా స్థానిక సరస్వతి కాన్వెంట్ ఆవరణలో మెడికల్ క్యాంపు మరియు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సుమారు 500 మంది పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. జెమీల్ ఇచ్చిన పిలుపునకు స్పందించి 101 మంది యువకులు రక్త దానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని తెలియజేశారు. రౌతులపూడి మండల పరిషత్ అధ్యక్షురాలు గంటి మళ్ల రాజ్యలక్ష్మి కూడా రక్తదానం చేశారు. విజయ్ నర్సింగ్ హోమ్ వైద్యులు ఎం. సురేష్, సంధ్య, నవ్య, టి. కార్తీక్, భారతి లకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తుని మదర్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు గంటి మళ్ల రాజ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు గొల్లు లక్ష్మణ మూర్తి, రౌతులపూడి మాజీ సర్పంచ్ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ సోమరోతు భాస్కర బాబు, ఎస్. అగ్రహారం గ్రామ సర్పంచ్ సర్నం శ్రీను, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కేదారిశెట్టి నాగేశ్వరరావు, సరిపల్లి వెంకటేష్ నొక్కు రామకృష్ణ, యువకులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎటపాకలో: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎటపాక మండలం లో సర్పంచ్ దుర్గా లక్ష్మి ఘనంగా నిర్వహించారు. తోటపల్లి లోని వైసిపీ నాయకులు కేక్ కట్ చేశారు. సిఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తానికొండ వాసు, సొసైటీ చైర్మన్ ఆకుల పెద్దోదు, మోసం కన్న, మారాసు సత్యనారాయణ, నాగేశ్వరరావు, బాలాకృష్ణ, గోళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లిలో: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ జన్మదినం పిల్లలందరికీ పండుగ దినం అని వైయస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. బుధవారం జగ్గంపేట మానసికంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల భవితా స్కూలులో జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పిల్లలతో కేక్ కట్ చేయించి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో కో ఆప్షన్ మెంబర్ జాన్ వెస్లీ, ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, మర్రిపాక నాయకులు సతీష్, నీలపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నగరం పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ కటకం చెట్టి ఆదిత్య కుమార్ అధ్వర్యంలో జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌ని కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేద ప్రజల పాలిట ఆరాధ్య దైవంగా ముఖ్యమంత్రి జగన్ కొనియాడుతున్నారని రాపాక పేర్కొన్నారు. నవరత్నాల ద్వారా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ తండ్రిని మించిన తనయుడిగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ వెంటే నడుస్తామని ఆయన పేర్కొన్నారు.

పురుషోత్తపట్నంలో : వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఎం పుట్టినరోజు సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు కేక్ కటింగ్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం వైయస్ఆర్ గారి విగ్రహం ప్రక్కన గ్రామపంచాయతీ ఆఫీస్, అంగన్వాడి సెంటర్ ప్రాంగణంలో గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో పురుషోత్తపట్నం గ్రామంలోని రామాలయ ప్రాంగణంలో స్థానిక సర్పంచి బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఉప సర్పంచ్ సాయి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకురాలు దామెర్ల రేవతి, అన్నెం జై చంద్ర రెడ్డి, ప్రగల్ రమేష్, బొరెడ్డి నరేందర్ రెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, డి. శ్రీనివాస్ రెడ్డి, కంట నరేష్,దామెర్ల దుర్గయ్య, వేమిరెడ్డి లక్ష్మణ్ రెడ్డి, కొండపల్లి నాగేశ్వరరావు, గాలి రామ్మోహన్ రావు, బాసిరెడ్డి సుబ్బమ్మ, కర్ల లక్ష్మి, సోమ సీతమ్మ, గ్రామస్తులు వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు మొక్కలు నాటారు.

తాళ్ళపూడిలో: సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా ఎంతో రుణపడి ఉన్నారని తాళ్లపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం లో రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆదేశాల మేరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దేవం గ్రామంలో ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు కల్లూరి సుబ్రహ్మణ్యం సహకారంతో పేద మహిళలకు చీరలు అందించడం ఆనందకరమన్నారు . జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యం వంటి వివిధ అంశాల ద్వారా ప్రజా రంజక పరిపాలన అందిస్తున్నారని ఆయనను మరోకసారి ముఖ్యమంత్రిగా దీవించాలని కోరారు. ఆయన కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కల్లూరి సుబ్రహ్మణ్యం, నరాలశెట్టి బొండియ్య, ఎండపల్లి కృష్ణార్జునుడు, సుబ్బారావు, మండల ఎస్సీ సెల్ నాయకులు సిర్రా గంగారావు వనితమ్మ టీం సభ్యులు అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదేవరపేటలో: మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో వైకాపా నాయకులు సొసైటీ అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణదేవరాయులు ఆధ్వర్యంలో గజ్జరం గ్రామం లో సర్పంచ్ గండి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ వద్ద, ప్రక్కిలంక గ్రామ పంచాయతీ వద్ద వైఎస్ఆర్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు యాళ్ల బాబురావు ఆధ్వర్యంలో, పెద్దేవం గ్రామంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు ఆధ్వర్యంలో జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గోపాలపురంలో : అతిరాసుల కులానికి ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం గుర్తింపునిచ్చిందని రాష్ట్ర అతిలాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు కొనియాడారు బుధవారం మండలంలోని నందిగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు సందర్భంగా పురస్కరించుకొని ముగ్గుల పోటీలతోపాటు భారీ కేక్ కట్ చేసి వృద్ధులకు పేదలకు నూతన వస్త్రాలు బహుమతి చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అతిరాసులను విస్మరించాయని అల్పసంఖ్యాకులు అయినప్పటికిని అతిరాశులను జ్ఞాపకం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానాన్ని కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇళ్ల శ్రీరామ్మూర్తి ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ జెడ్పిటిసి సభ్యురాలు కాకులపాటి లలితా శ్రీను, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానేపల్లిలో ఇదేం కర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - పి గన్నవరం : వైకాపా ప్రభుత్వ గ్రామాలలో జరిగిన అభివృద్ధి శూన్యమని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ మేరకు పి గన్నవరం మండలంలోని మానేపల్లి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేటాయించాల్సిన ఆర్థిక సంఘం నిధులను వైకాపా ప్రభుత్వం మళ్లించడం వలన గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. బీసీ కులాలకు 150 కార్పొరేషన్ లోన్ ఏర్పాటు చేశామని ఊకదంపుడు ప్రచారాలు చేసుకుంటున్న వైకాపా ప్రభుత్వం పేద బీసీలకు ఒక రూపాయి కూడా ఆర్థిక చేయూతని అందించలేక పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నామన రాంబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరించేందుకు చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహణలో మానేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముందున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కడలి సుబ్రహ్మణ్యం ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా అతనికి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్ ఆధ్వర్యంలో రూ.5,000 ఆర్థిక సహాయాన్ని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోలేటి సత్తిబాబు, పెచ్చెట్టి పెద్ద, బోనం బాబు, మోకా ఆనందసాగర్, గొగ్గి రమేష్, మట్టపర్తి రామకృష్ణ, మద్దాల పెదకాపు, మొల్లేటి శ్రీనివాస్, సూదా బాబ్జి,ముద్దుల అను రాజేశ్వరి, ముద్దుల మోహన, పడాల సూపర్, మండపాటి కిరణ్ కుమార్, యల్లమిల్లి రామ్మోహన్ రావు, పితాని శ్రీనివాస్, చొప్పల బాబ్జీ, మర్రెడ్డి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్లపూడి లో గుడ్ షెఫర్డ్ టెంపుల్ ద్వారా క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గుంటూరు నుండి విచ్చేసిన డాక్టర్ కొండవీటి బాబురావు మాట్లాడుతూ సాటి వారి పట్ల దయ కలిగి ఉండాలన్నారు. వైకాపా నాయకులు బాబురావు, నక్కా చిట్టిబాబు, ఎంపీపీ పోసిరాజు, జెడ్పి వైస్ చైర్మన్ శ్రీలేఖ, ఇంకా అనేకమంది ముఖ్య అతిథులు హాజరు అయ్యారు. క్రిస్మస్ సంబరాలు ను దైవజనులు గుడ్ షెఫర్డ్ టెంపుల్ డైరెక్టర్ అండ్ ఫౌండర్ అయిన బ్రదర్ రవీంద్ర బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

శాంతి, సంతోషాలకు చిహ్నం క్రిస్మస్

విశాలాంధ్ర - ఏలూరు : శాంతి, సంతోషానికి చిహ్నం క్రిస్మస్ అని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్. భవాని అన్నారు. బుధవారం జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో కుల మతాలకు అతీతంగా సిబ్బంది అన్ని పండుగల్లో భాగస్వాములు కావడం స్వాగతించాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, ఏవిఎస్ సిహెచ్. రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కె. సూర్యనారాయణ, టైపిస్టు డి. శౌరిప్రసాద్, రికార్డు అసిస్టెంట్ టి. బాబూరావు, కార్యాలయ సిబ్బంది వీడియో కెమేరామేన్ సంధ్యాకమల, ఫొటో గ్రాఫర్ పి. సాగర్, పి. వీరభద్రం, పి. శారద, జివివి రత్నం, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పొదలాడలో ఇదేం కర్మ

విశాలాంధ్ర - తణుకు : నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గంలోని పొదలాడ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా అంధకారంగా తయారైందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి కరువైందని అన్నారు. నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరలు ఆకాశానందు తున్నాయని సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంతు శ్రీను, వేంద్ర నగరాజేశ్వరరావు, గంటా శ్రీను,బూత్ కన్వీనర్ దొంగ లక్ష్మణ్,ధన సంపత్ రావు,పెచెట్టి శ్రీనివాసరావు, గెద్దం మోహనరావు ,ఇళ్లా శ్రీనివాసరావు, వీరవల్లి నాగరాజు, పెచెట్టి సత్యనారాయణ, కాటూరి కిషోర్, నీతిపూడి సురేష్ ,దొమ్మేటి వెంకటేశ్వరరావు,కేతా సత్యనారాయణ, జుత్తిగ త్రిమూర్తులు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తేమ నిబంధన లేకుండా కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తేమ శాతాన్ని ఎక్కువ చూపిస్తూ నష్టం కలిగిస్తున్నా రని రైతులు రోడ్డెక్కి కన్నెర చేశారు. మండలంలోని పెదపాలపర్రు గ్రామంలో 214 జాతీయ రహదారిపై రైతులు , టీడీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు చల్లగుల్ల శోభనాద్రి చౌదరి , నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి, మజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ధాన్యం పండించిన రైతుకు కొనుగోలు ఎక్కడైనా చేసుకునేందుకు వీలు లేకపోవడం ఈ కేవైసీ అయిన తరువాత మిల్లర్లు తేమశాతం ఎక్కువ చూపడం నష్టంగా మారిందన్నారు. ఆర్ బి కె లో 18 శాతం ఉంటే మిల్లర్ల వద్ద ఏకంగా 21 శాతం తేమ చూపుతుందన్నారు. తేమతో నిమిత్తం లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతులు అమ్మిన ధాన్యానికి వెంటనే సొమ్ము ఖాతాలో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు, నాయకులు వీరిశెట్టి కొండ , ఈడ్పుగంటి శ్రీనివాస్ , ప్రసాద్ , సర్పంచ్ గంటా రాకేష్ , రైతులు , నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

విశాలాంధ్ర - భీమడోలు : ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, సెట్ వెల్ ఆధ్వర్యములో బుధవారం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల భీమడోలులో విద్యార్థినీ విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం' పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సెట్ వెల్ సిఇఓ యం.డి. హెచ్. మెహరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ కుమార్ యువత వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాసం పై కరపత్రాలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రాము, సెట్ వెల్ మేనేజర్ సత్యనారాయణ. ఎ.ఓ. కె.జె కనడీ, కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయని కేంద్రం

విశాలాంధ్ర - వేలేరుపాడు : అధికారంలోకి వస్తే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని పేర్కొన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నేటికీ అవి అమలు చేయకుండా రైతులకు తీరని అన్యాయం చేసిందని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్ వాపోయారు. సిరికొండ రామారావు అధ్యక్షతన మాధవరంలో బుధవారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ స్వార్సులు అమలు చేయడంతో పాటు కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తెస్తామని కేంద్ర ప్రభుత్వం ఆనాడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతు సోదరులకు నష్టాన్ని చేకూర్చిందన్నారు. అనేక ఒడిదులుకులు తట్టుకొని లక్ష రూపాయల అప్పులతో పెట్టుబడులు పెట్టి పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే అవకాశం కల్పించకపోవడంతో ప్రభుత్వాలకు రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. ఈనెల 20 నుండి 27 వరకు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పిలుపుమేరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర నాయకులు సిరికొండ రామారావు, అరున్నోదయ. రాష్ట్ర నాయకులు గద్దల ముత్యాలరావు, మేడేపల్లి. సర్పంచ్ కట్టాం రాంబాబు, ఎంపీటీసీ తుర్రా తమ్మయ్య, రాజారావు, రామయ్య, భాస్కర్ తదితరులు. పాల్గొన్నారు.

అదిశ్వర్ ఆటో రైడ్ ఇండియా
'మోటో వాల్ట్' సూపర్ బైక్ షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-రాజమండ్రి : అదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా ప్రై.లి. లిమిటెడ్, మహావీర్ గ్రూప్ కంపెనీ, హైదరాబాద్‌లో మల్టీ-బ్రాండ్ సూపర్ బైక్ ఫ్రాంచైజీ అయిన మోటో వాల్ట్ తన సరికొత్త వెంచర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రతి కస్టమర్‌కు సూపర్‌బైక్ అనుభవంలో అత్యుత్తమంగా ఉండేలా భారతదేశం అంతటా బహుళ టచ్ పాయింట్‌లను సెటప్ చేయాలనే కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా ఈ ప్రకటన వస్తుంది. ఈ సందర్భంగా అదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ జబఖ్ మాట్లాడుతూ రాజమండ్రిలో మోటో వాల్ట్ అనే మల్టీ-బ్రాండ్ సూపర్ బైక్ ఫ్రాంచైజీని ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భారతదేశం అంతటా మోటో వాల్ట్ షోరూమ్‌లను ప్రారంభించడం వెనుక సూపర్‌బైక్ ఔత్సాహికులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌లను మరియు వాటి విశిష్ట ఉత్పత్తులను అనుభవించేలా చూడడమేన న్నారు. కొత్త డీలర్‌షిప్ ప్రారంభోత్సవం గురించి మోటో వాల్ట్ డీలర్ ప్రిన్సిపాల్ వరుణ్ ఝబఖ్ మాట్లాడుతూ మోటో వాల్ట్ ఇండియాతో అనుబంధం కలిగి ఉన్నందుకు సంతోషిస్తున్నామని, మోటో వాల్ట్ రాజమండ్రిలోని నిపుణులు ఉత్తమ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి కంపెనీ ద్వారా ప్రపంచ ప్రమాణాల ప్రకారం శిక్షణ పొందినందున కస్టమర్ ఆధారిత విధానంతో అవాంతరాలు లేని ప్రీమియం అమ్మకాలు సేవా అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.